క్లుప్తంగా

క్రీడలపై ఆసక్తి కనబర్చాలి



కోయిల్‌కొండ: యువత క్రీడల పట్ల ఆసక్తి కనబర్చాలని జెడ్పీటీసీ సభ్యుడు విజయ్‌భాస్కర్ రెడ్డి అన్నారు. నేషనల్ యూత్ డే సందర్భంగా కోయిల్‌కొండ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మండలస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను కోయిల్‌కొండ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ శ్రీనయ్య, ఎంపీటీసీ ఆంజనేయులు, నాయకులు భీంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య, మోదీపూర్‌రవి, ఖాజ, పీఈటీ వీరయ్య పాల్గొన్నారు.

స్నేహితుడికి ఆర్థికసాయం

మిడ్జిల్: ఓ స్నేహితుడు ఆపదలో ఉన్నాడని తోటి స్నేహితులు చేయూత నిచ్చి ఆదుకునేందుకు ముందుకొచ్చారు. మండల పరిధిలోని వేములకి చెందిన ఆవుల మల్లేష్ అనారోగ్యంతో బాధపడుతుండడంతో పాటు కుటుంబ పోషణ కష్టంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న2003–04లో పదో తరగతి మిత్రులు అండగా నిలిచ్చారు. ఆదివారం అందరు కలిసి రూ.51వేల నగదును గ్రామంలో మిత్రుడి ఇంటికి వెళ్లి అందజేసి భరోసా కల్పించారు. దీంతో వారిని గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో నిరంజన్, చెన్నయ్య,బాబా, తదితరులు ఉన్నారు.

అడ్డాకుల: మండలంలోని బలీదుపల్లికి చెందిన బండారి బుచ్చన్న పొలం వద్ద ఆకస్మికంగా మృతి చెందారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మున్నూర్ రమేష్ సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలను బీజేపీ నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కావలి రాజు, బుచ్చన్నయాదవ్, రమేష్‌సాగర్, మహేష్, సాయి తదితరులు ఉన్నారు.

11న మండల స్థాయి ముగ్గుల పోటీలు

మిడ్జిల్: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జనతాపరివార్ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేది ఉదయం 10గంటల నుంచి 11.30గంటల వరకు మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సంపత్ కుమార్, గౌస్ తెలిపారు. మొదటి బహుమతి రూ.10,116, ద్వితీయ బహుమతి రూ.5,016, తృతీయ బహుమతి రూ.2,516 అందజేయడంతో పాటుగా పోటీలో పాల్గొన్న 200మందికి కన్సలేషన్ బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన మహిళలు ఈనెల 10వ తేది సాయంత్రం 6గంటల వరకు 9848643920కు సమాచారం అందించి పేరు నమోదు చేసుకోవాలన్నారు.

12న మండల స్థాయి వాలీబాల్ పోటీలు

యువజన దినోత్సవాన్ని పురస్కరించుకోని ఈనెల 12వ తేదిన మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఐ రామ్‌లాల్‌నాయక్ తెలిపారు. మొదటి బహుమతి రూ.5,016, ద్వితీయ బహుమతి రూ.3,016 అందజేయనున్నట్లు తెలిపారు. గ్రామాల లిస్టును జనవరి 9వ తేదిన సోమవారం ఉదయం 10గంటల వరకు మిడ్జిల్ పోలీస్‌స్టేషన్‌లో అందజేయాలని సూచించారు.

ఘనంగా పల్లకీసేవ



మిడ్జిల్: మండల పరిధిలోని వేలుగోమ్ములలో లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం పల్లకీసేవ నిర్వహించారు. స్వామి వారి ఉత్సవ విగ్రహన్ని పల్లకీలో పెట్టి ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కాంతమ్మ, సర్పంచ్ అంజమ్మ, రబ్బానీ, అల్వాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రఘుపత్ రెడ్డి, లక్ష్మారెడ్డి, నాగేశ్వర్‌గౌడ్, సాయిలు, నర్సింహులు, రాజారెడ్డి, సత్యం, సత్యనారాయణ, శ్రీధర్, మహేష్ పాల్గొన్నారు.

బురదమయంగా వసురాంతండా రహదారి




భూత్పూర్: మున్సిపాలిటీలోని వసురాంతండాకు వెళ్లే రహదారి బురదమయంగా మారి తండాకు వెళ్లాలంటే ఇబ్బందిగా మారిందని తండావాసులు ఆరోపిస్తున్నారు. రహదారి పక్కనే వ్యవసాయ పంట పొలాలకు చెందిన నీరు రహదారిపైకి వస్తుండటంతో పాటు జేసీబీలు, ట్రాక్టర్‌లు వెళ్లడంతో బురదగా మారి రాకపోకలకు అసౌకర్యంగా మారింది. వ్యవసాయ పొలాల నుంచి వచ్చే నీరు రాకుండా చేయడంతో పాటు జేసీబీలు, ప్రతినిత్యం ట్రాక్టర్ల ద్వారా మట్టి తరలిస్తుండటంతో ఇబ్బందిగా ఉందని తండావాసులు ఆరోపిస్తున్నారు.

ఇంకెన్నాళ్లీ నిరీక్షణ!

- స్వపరిపాలనకోసం తప్పని ఎదురుచూపులు
- గ్రామపంచాయతీగా మారినా ప్రత్యేక అధికారులతోనే పాలన
- నేటికి స్పష్టత కొరవడిన శంకరాయపల్లి తండా పంచాయతీ

జడ్చర్ల టౌన్: దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించడం లేదన్న చందంగా మారింది మండలంలోని బండమీదిపల్లి, శంకరాయపల్లితండావాసుల పరిస్థితి. పరిపాలనా సౌలభ్యం కోసం చిన్న గ్రామపంచాయతీలు, మండలాలు, జిల్లాలు చేసిన రాష్ట ప్రభుత్వం జడ్చర్ల మండలంలోనూ 13కొత్త గ్రామ పంచాయతీలు ప్రకటించారు. మా తండా మా రాజ్యం మా పాలన అంటూ సుదీర్ఘకాలం పోరాటిన లంబాడీల స్వప్నం తీరుస్తూ తండాలను పంచాయతీలుగా మార్చింది కేసీఆర్ ప్రభుత్వం. అలా చిన్న గ్రామపంచాయతీలు, తండా పంచాయతీల్లో ఏర్పడిన వాటిలో బండమీదిపల్లి, శంకరాయపల్లితండా గ్రామపంచాయతీలు ఉన్నాయి. అయినా నేటికి వాటికి ఎన్నికలు లేకపోవడంతో రెండు గ్రామాల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పూర్తి వివరాలిలా ఉన్నాయి. 2018లో చిన్న, తండా పంచాయతీలు ప్రకటించిన సమయంలో బండమీదిపల్లి, శంకరాయపల్లి తండా పంచాయతీలు ఏర్పడ్డాయి. అయితే రెండు అప్పట్లో జడ్చర్ల గ్రామపంచాయతీ పరిధిలో ఉండటంతో 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో రెండు పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించలేదు. 2020 డిసెంబర్‌లో జడ్చర్ల గ్రామ పంచాయతీ పాలకవర్గం ముగియటం, (బాదేపల్లి) మున్సిపాలిటీలో విలీనమైంది. దాంతో అప్పటి వరకు విలీన గ్రామాలుగా ఉన్న బండమీదిపల్లి, శంకరాయపల్లి తండాలు పంచాయతీలుగా ఏర్పడ్డాయి. ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. నాటి నుంచి నేటి వరకు అప్పుడు, ఇప్పుడంటూ ఎన్నికలు జరుగుతాయని గ్రామస్తులు ఆశిస్తున్నారు. 2021 మే మొదటివారంలో రాష్ట్రంలో మిగిలిన పంచాయతీలతోపాటు, ఉప ఎన్నికలు జరుగుతాయని నోటిఫికేషన్ విడుదలైంది. ప్రక్రియ అంతా పూర్తిచేసినా చివరి నిమిషంలో రద్దయ్యాయి. తర్వాత 2022లోనూ అదే పరిస్థితి. ఏప్రిల్‌లో ఎన్నికలు జరుగుతాయని ప్రకటనలు విడుదలైనప్పటికి అవికాస్త నిలిచిపోయాయి. దీంతో బండమీదిపల్లికి ఎన్నికలు జరగలేదు. స్వపరిపాలన కోసం వేచి ఉన్న గ్రామస్తులు నిరాశతో ఎన్నికలకోసం నిరీక్షిస్తున్నారు. అయితే ఇక భవిష్యత్‌లో 2023 డిసెంబర్, 2024 జనవరిలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటే జరుగుతాయన్న ప్రచారం జరుగుతోంది. బండమీదిపల్లిలో దాదాపు 600మంది జనాభా ఉండగా 439మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 216, మహిళలు 223గా ఉన్నారు.



జడ్చర్ల మండలంలోని బండమీదిపల్లి వ్యూ

కొరవడిన స్పష్టత..

ఇదే క్రమంలో 2021మేలో మున్సిపల్ ఎన్నికలు జరగగా శంకరాయపల్లి తండాను విలీనం చేశారు. దీంతో వివాదం మొదలైంది. శంకరాయపల్లి తండా పంచాయతీ పేరు ఉన్నప్పటికి శంకరాయపల్లి మాత్రమే మిగిలింది. గ్రామంలో కేవలం 86మంది జనాభా, 64మంది ఓటర్లు ఉన్నారు. సర్పంచ్ ఎస్టీ మహిళ రిజర్వేషన్ అయినప్పటికి గ్రామంలో ఎస్టీ ఓటర్లు లేకపోవడంతో ఎన్నికల నిర్వహణపై మీమాంస నెలకొంది. మా తండా మా పాలన అంటూ తండావాసులు మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్‌ను కలిసి తమను పంచాయతీలోనే కొనసాగించి ఎన్నికలు నిర్వహించాలని విన్నవించారు. ఆయన సైతం పంచాయతీగానే కొనసాగిస్తామని హామీ ఇచ్చినప్పటికి నేటికి ఎలాంటి స్పష్టత లేదు.

అధికారులు చొరవ చూపాలి



మా పంచాయతీలో స్వపరిపాలనకోసం 2018 నుంచి వేచి చూస్తున్నాం. ఇప్పటి వరకు రెండు పర్యాయాలు ఎన్నికలు జరుగుతాయని హడావుడి చేశారు. కానీ ఇప్పటి వరకు జరగలేదు. సర్పంచ్ స్థానం బీసీ రిజర్వేషన్ ప్రకటించారు. ఎన్నికలు ఆలస్యం కావడంతో మేం రిజర్వేషన్ నష్టపోయే అవకాశం ఉంది. ఎన్నికల విషయంలో అధికారులు చొరవ చూపాలి.

– రాంప్రసాద్, బండమీదిపల్లి

ఎన్నికలు నిర్వహించాలి



తండాలను పంచాయతీలుగా చేయాలని ఏళ్లతరబడి చేసిన పోరాటాల ఫలితంగా 2018లో తండాలను పంచాయతీలుగా చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలా మా శంకరాయపల్లి తండా పంచాయతీగా మారింది. అయితే అప్పట్లో ఉన్న అధికారుల నిర్లక్ష్యం కారణంగా మా తండా మున్సిపాలిటీలో వీలనమైంది. మేం వ్యతిరేకించి పురపాలకశాఖ మంత్రికి విన్నవించాం. కోర్టును సైతం ఆశ్రయించాం. ఎన్నికలు జరపాలి.

– గోపాల్‌నాయక్, శంకరాయపల్లి తండా

ప్రతి గ్రామంలో సంక్రాంతి గోపూజ సంబరాలు



స్టేషన్ మహబూబ్‌నగర్: విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సంబరాలను మన సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఆలయాలను కేంద్రంగా చేసుకొని నిర్వహించాలని వీహెచ్‌పీ రాష్ట్ర సహగోరక్ష ప్రముఖ్ సంగ విశ్వనాథ్ అన్నారు. జిల్లాకేంద్రంలోని వీహెచ్‌పీ కార్యాలయంలో ఆదివారం జరిగిన జిల్లా పదాధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్రాంతి పండుగ రోజు ప్రతి హిందూ కుటుంబం ప్రత్యేకంగా గోమాత పూజలు జరపాలన్నారు. మాతృమండలి, దుర్గావాహిని ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో యువకులకు కబడ్డీ పోటీలు నిర్వహించాలని కోరారు. విభాగ్ కార్యదర్శి అద్దని నరేంద్ర మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేసి సత్సంగాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య, కార్యదక్షులు బుచ్చారెడ్డి, ఉపాధ్యక్షులు జగ్‌పాల్‌రెడ్డి, రాచప్ప, రాజేంద్రమణి, సలహా సభ్యులు లక్ష్మారెడ్డి, జనార్దన్, రామేశ్వరి, హేమలత, జిల్లా కోశాధికారి శ్రీధర్‌బాబు, కార్యదర్శి లక్ష్మీనారాయణ, కుమార్, సంపత్, సూర్యప్రకాశ్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవే లక్ష్యం

స్టేషన్ మహబూబ్‌నగర్: సామాజిక సేవలే వాసవీ క్లబ్‌ల లక్ష్యమని ఆ సంస్థ జిల్లా గవర్నర్ మేడిశెట్టి రామకృష్ణ అన్నారు. మహబూబ్‌నగర్ వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఆదివారం వైశ్య హాస్టల్ ప్రాంగణంలో మెగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. వాసవీ, వనితా క్లబ్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

అలరించిన మెగా ముగ్గుల పోటీలు...

మెగా ముగ్గుల పోటీల్లో 100 మంది మహిళలు, విద్యార్థినులు పాల్గొన్నారు. సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా గంగిరెద్దు, హరిదాసు, లక్ష్మీదేవి, పాలు పొంగువేయడం లాంటి చుక్కల ముగ్గులను తీర్చిదిద్దారు. ఈ పోటీల్లో సీహెచ్.ప్రవంతి (ప్రథమ), ప్రియాంక (ద్వితీయ), కె.వసంత (తృతీయ) స్థానాల్లో నిలిచారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు వలకొండ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి వినోద్, కోశాధికారి రాంచంద్రయ్య, వనితా క్లబ్ అధ్యక్షురాలు శ్రీదేవి, కార్యదర్శి ఎదిరే రాధిక, కోశాధికారి లావణ్యతోపాటు ప్రతినిధులు విట్యాల రామేశ్వర్, కలకొండ రాఘవేందర్, గొడంపల్లి శ్రీనివాస్, మేడిశెట్టి రమేష్, అవోపా అధ్యక్షులు భాస్కర్ పాల్గొన్నారు.



గెలుపొందిన వారితో వాసవీ, వనితా క్లబ్ సభ్యులు

రియల్ ఎస్టేట్‌కు మంచి భవిష్యత్తు



జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): పట్టణంతో పాటు జిల్లాలో రియల్ ఎస్టేట్‌కు మంచి భవిష్యత్తు ఉందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం స్థానిక నేషన్ ఫంక్షన్ హాల్‌లో ఇటీవల ఎన్నికైన రియల్ ఎస్టేట్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి హాజరై ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సిములు, రియల్‌ఎస్టేట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చందుయాదవ్, ప్రధాన కార్యదర్శి సురేందర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు వెంకటచారీ, గౌరవ అధ్యక్షుడు పురుషోత్తంగౌడ్, మహ్మద్ హైదర్‌అలీ, రామకృష్ణరెడ్డి, రమేష్, వంశీకృష్ణ, సిరాజ్, శ్రీనివాస్, పురుషోత్తం, జిలానీ, అజర్, వెంకట్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్లాక్‌లెవల్ ఆటల పోటీలు

బాలానగర్: చదువుతోపాటు ఆటల్లో కూడా విద్యార్థులు రాణించాలని నెహ్రూ యువకేంద్ర పాలమూర్ జిల్లా కోర్డినేటర్ కోట్యానాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్లాక్‌లెవల్ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కోకో, హ్యాండ్ బాల్, బాస్కెట్ బాల్, హాండ్ బాల్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు ఒత్తిడి తక్కువ చేసేందుకు ఆటలు ఎంతో మేలు చేస్తాయని, చదువులో రాణించడంతోపాటు ఆటల్లో కూడా రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మితోపాటు పీఈటీ రవి, బాలానగర్ నెహ్రూ యువకేంద్రం వాలెంటరీ రాజేష్ నాయక్, యువకులు ఆర్‌కే రమేష్ నాయక్, శివ, పవన్‌కుమార్ పాల్గొన్నారు.



ప్రశంసా పత్రాలు అందజేస్తున్న కోట్యానాయక్

తైక్వాండో విద్యార్థులకు అభినందన



బెల్టులు సాధించిన తైక్వాండో విద్యార్థులు

మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం జిల్లా తైక్వాండో సంఘం ప్రధాన కార్యదర్శి సురేందర్‌బాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు తైక్వాండో బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తైక్వాండో బెల్టు గ్రేడింగ్ పరీక్షల్లో 30 మంది విద్యార్థులు పాల్గొనగా ప్రతిభ ఆధారంగా ఎల్లో బెల్టులు, ఎల్లో–1, గ్రీన్, గ్రీన్–1, బ్లూ బెల్టులు సాధించినట్లు తెలిపారు. వ్యక్తిగత క్రీడాంశాల్లో తైక్వాండో క్రీడకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఈనెల 28, 29 తేదీల్లో మేడ్చల్ మల్కాజిగిరిలో రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ తైక్వాండో కోచ్‌లు శంకర్, రాజేష్, రఫీ, సాయికీర్తన, లయ, వీణ, నవదీప్, వెంకటకృష్ణమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

హక్కుల కోసం పోరాటం చేయాలి



నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): మహిళలు తమ హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్ అన్నారు. ఆదివారం స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయంలో కమ్యూనిస్టు నాయకురాలు గీతా ముఖర్జీ శతజయంతిని జరిపారు. ఈ మేరకు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలస పాలన విముక్తి కోసం, దోపిడీ బానిసత్వాల నుంచి దేశ విముక్తి కోసం అంకిత భావంతో గీతా ముఖర్జీ పని చేశారన్నారు. ఆమె విద్యార్థి దశలోనే ఏఐఎస్‌ఎఫ్‌లో మహిళల హక్కుల కోసం భారత జాతీయ మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా అలుపెరగని పోరాటం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు బాషా, సంతోష్, రాము, అంజి, నరహరి, అనీల్, డేవిడ్ పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కురుమూర్తి

భూత్పూర్: మండలంలోని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలో కార్మికులుగా పనిచేస్తున్న వారికి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వి.కురుమూర్తి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో మున్సిపల్ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికుల, హమాలీ కార్మికులతో సమావేశం నిర్వహించారు. కార్మికులకు రూ.26వేల కనీస వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెప్పిన అమలు చేయడం లేదని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు కార్మికులకు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వి.కురుమూర్తి అన్నారు. ఈఎస్‌ఐ, పీఎఫ్‌తో పెన్షన్ గ్రాట్యుటీ అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నలవెల్లి కురుమూర్తి, గ్రామ పంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ భూత్పూర్ మండల శాఖ అధ్యక్షుడు మైబు, కార్యదర్శి నారాయణ, నాయకులు యాదయ్య, వెంకటయ్య, నర్సింహ, బాల నర్సింహులు పాల్గొన్నారు.

కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ

మహబూబ్‌నగర్ క్రీడలు: జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఆదివారం డ్రాగన్ షోటోకాన్ కరాటే డూ ఇండియా ఫౌండర్ సాలాంబిన్ ఉమర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలో మహబూబ్‌నగర్ పట్టణ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు డ్రాగన్ షోటోకాన్ కరాటే డూ ఇండియా జిల్లా అర్బన్ అధ్యక్షుడు, కరాటే మాస్టర్ ఎస్‌కే.మోసీన్ తెలిపారు. ఈ పోటీల్లో 40 మంది జిల్లా విద్యార్థులు పాల్గొనగా 10 మంది ఎల్లో బెల్టు, ఐదుగురు గ్రీన్, ఐదుగురు బ్లూ, ఏడుగురు మెరూన్, ముగ్గురు బ్రౌన్ బెల్టులు పొందినట్లు తెలిపారు. బెల్టులు సాధించిన విద్యార్థులను సంస్థ ఫౌండర్ సాలాంబిన్ ఉమర్, ఉపాధ్యక్షుడు అంజన్ ప్రసాద్, చీఫ్ ఎగ్జామినర్ అమ్రేష్ తదితరులు అభినందించారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్లు ఎస్‌కే.మోసీన్, ఫహీం, అర్బాత్, వెంకటేశ్ మౌనిక పాల్గొన్నారు.



బెల్టులు పొందిన విద్యార్థులతో కరాటే మాస్టర్లు

వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

స్టేషన్ మహబూబ్‌నగర్: పంచాయతీరాజ్ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనేక సంస్కరణలు తీసుకొచ్చి పంచాయతీరాజ్‌ను బలోపేతం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కానీ రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీ రాజ్ వ్యవస్థను విస్మరిస్తుందని ఆరోపించారు. సర్పంచ్‌లు తమ సొంత డబ్బులతో ప్రభుత్వ పనులు చేస్తే ఇప్పటికీ బిల్లులు రాకపోవడంతో తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారన్నారు. సర్పంచ్‌ల హక్కులను ఈ ప్రభుత్వం కాలరాస్తుందని దుయ్యబట్టారు. సర్పంచ్‌లకు అండగా ఉండాలనే ఉద్దేశంతో వారి సమస్యల పరిష్కారం కోసం సోమవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో టీపీసీసీ ఆధ్వర్యంలో ధర్నా చేపడుతున్నామని, జిల్లాలోని సర్పంచ్‌లు పార్టీలకతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఎర్ర శేఖర్, ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, నాయకులు చంద్రకుమార్‌గౌడ్, వసంత, జహీర్ అఖ్తర్, బెనహర్, సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్‌యాదవ్, సాయిబాబ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఈ నెల 26 నుంచి చేపట్టే హాత్‌సే హాత్ జోడో కార్యక్రమంపై మండల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.



మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి

డీసీసీ అధ్యక్షుడికి సన్మానం

ఐఎన్‌టీయూసీ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాములు యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఎర్ర శేఖర్, ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్ కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు వసంతలను ఘనంగా సన్మానించారు.

వెంటాడుతున్న నిర్లక్ష్యం!

- మరమ్మతు పనుల్లో కనిపించిన నాణ్యత
- తారు రోడ్డుపై మట్టితో వదిలేసిన వైనం
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



మహబూబ్‌నగర్ రూరల్: మండల పరిధిలోని జమిస్తాపూర్‌కి వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో వాహనదారులకు ఇబ్బంది కలుగుతోంది. సుమారు రెండు కిలోమీటర్ల పొడవున ఉన్న ఈ రహదారిపై అక్కడకక్కడ మరమ్మత్తు పనులు చేపట్టారు. తారురోడ్డు వేసి చాలాకాలం అయినందున రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. మహబూబ్‌నగర్–రాయిచూర్ ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న కమాన్ నుంచి గ్రామం వరకు గుంతలు ఏర్పడ్డాయి. అయితే మరమ్మత్తు పనుల్లోనూ నాణ్యత పాటించాల్సిన వారు ఈ పనుల్లోనూ నిలువెత్తు నిర్లక్ష్యం చేస్తుండడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేవలం గుంతల్లో మట్టిపోసి మరమ్మత్తు పనులు మమా అనిపించారు. దీంతో మట్టి రోడ్డును తలపిస్తోందని వాపోతున్నారు.

‘టాలెంట్ టెస్ట్’కు విశేష స్పందన

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని వాగ్దేవీ కళాశాలలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు మోడల్ టెస్టు నిర్వహించారు. ఈమేరకు ముఖ్య అతిథిగా యూటీఎఫ్ రాష్ట్ర నాయకుడు కిష్టయ్య హాజరై ప్రశ్నాపత్రం విడుదల చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ త్వరలో జరిగే ఎస్సెస్సీ పరీక్షల్లో విద్యార్థులకు భయం దూరం చేయడంతోపాటు మంచి మార్కులు సాధించేందుకు ఈ పరీక్ష ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భరత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్ర: మండల కేంద్రంలోని భవిత జూనియర్ కళాశాలలో ఆదివారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ విజయవంతమైంది. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి చదివే 324 మంది విద్యార్థులు ఈ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు రాజ్‌కుమార్ తెలిపారు. అలాగే పరీక్షలు అంటే విద్యార్థుల్లో ఉండే భయాన్ని తొలగించడానికి కూడ ఈ టెస్ట్ ఉపయోగపడుతుందని తెలిపారు. భవిష్యత్‌లో పోటీ పరీక్షల కోసం కూడ విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ రెడ్డి, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు వెంకటేష్, శ్రీను, బుర్రన్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రశ్నాపత్రాన్ని విడుదల చేస్తున్న నాయకులు

బాలానగర్: ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పలు పాఠశాలల విద్యార్థులకు టాలెంట్ పరీక్షలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు అశోక్, చంటి, నరేష్, రవినాథ్, సుబ్రమణ్యం, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి కృషి



అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995–96వ సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం భూత్పూర్ మండల కేంద్రంలో సమావేశమయ్యారు. మూసాపేట పాఠశాలలో 2016 జూన్ 25న మొదటి సారి పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించినప్పుడు పాఠశాల అభ్యున్నతికి కృషి చేయాలని నిర్ణయించి పాఠశాలకు కొంత సాయం చేశారు. తాజాగా మరోసారి పాఠశాలకు కావాల్సిన మౌళిక సదుపాయాలను కల్పించడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడంతో పాటు పూర్వ విద్యార్థులందరికీ బీమా సౌకర్యం కల్పించాలని నిర్ణయించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కె.శ్రీకాంత్, ముజాఫరోద్దిన్, మహేష్, బుచ్చయ్య, రామాంజనేయులు, శేఖర్, ఖదీర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

స్టేషన్ మహబూబ్‌నగర్: మహబూబ్‌నగర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జె.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను ఆదివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఎర్ర శేఖర్, ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్‌కుమార్ తదితరులు ఆవిష్కరించారు.

మహబూబ్‌నగర్ రూరల్: తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం నూతన క్యాలెండర్‌ను రాష్ట్ర ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అంబేద్కర్ కళాభవన్‌లో ఆదివారం ఆవిష్కరించారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎస్పీ వెంకటేశ్వర్లు, అధికారులు

మహబూబ్‌నగర్ క్రైం: జిల్లా పోలీస్ శాఖ క్యాలెండర్‌ను ఆదివారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఎస్పీలు టి.మహేష్, లక్ష్మీనారాయణ, ఏఓ రుక్మిణి పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: టీటీయూ ఉపాధ్యాయ సంఘం నూతన క్యాలెండర్‌ను మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆదివారం ఆవిష్కరించారు.